## క్లుప్తంగా

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సిరికొండ:** మండలంలోని గడ్కోల్, పెద్దవాల్గోట్, సర్పల్లి తండాలో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, భానుచందర్, గాదారి నర్సారెడ్డి, రాంరెడ్డి, నర్సింగ్, నర్సారెడ్డి, లియాఖత్ అలీ, భాస్కర్‌రెడ్డి, గవాస్కర్, హేమంత్, అఖిల్, రంజిత్, సుమన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వనజీవి రామయ్య మృతి బాధాకరం

**నిజామాబాద్ రూరల్:** పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య మృతి పర్యావరణ ఉద్యమానికి లోటు అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బానోత్ ప్రేమ్‌లాల్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ రామయ్య ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

### ఆలయానికి ఇత్తడి మకర తోరణాల వితరణ



**సిరికొండ:** మండలంలోని గడ్కోల్‌లో హనుమాన్ ఆలయానికి ఇత్తడితో చేసిన మకర తోరణాలను గ్రామానికి చెందిన పీఎంపీ వైద్యుడు అమరవాజీ జీవన్, ప్రమీల దంపతులు వితరణ చేశారు. రూ. నలభై వేల విలువ గల శివ లింగానికి నాగ తోరణం, హనుమాన్ విగ్రహానికి మకర తోరణాలను వారు అందచేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తీగల నరేశ్, మామిడి రాములు, మల్లెల లింబాద్రి, సంద్ర శంకర్, నిమ్మల భాస్కర్, రఘురాజ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్ ఉత్సవాల నిర్వహణకు అనుమతి ఇవ్వండి



**ఖలీల్‌వాడి:** నగరంలోని వర్ని చౌరస్తాలో ఈనెల 14న నిర్వహించే అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వర్ని రోడ్ మాల సంఘం సభ్యులు ఏసీపీ, రెండో టౌన్ ఎస్సైకు శనివారం వినతిపత్రం అందజేశారు. దీనికి ఏసీపీ సానుకూలంగా స్పందించి ఉత్సవాలు జరుపుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు వారు తెలిపారు. నాయకులు రామచంద్ర గైక్వాడ్, ముత్యాల మారుతి ఉన్నారు.

### కానూరి, పైలా వర్ధంతి సభ



**సిరికొండ:** మండలంలోని తూంపల్లిలో కానూరి వెంకటేశ్వర్లు, పైలా వాసుదేవరావుల వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. సభకు న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ హాజరై మాట్లాడారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యను అభివృద్ధి చేయడంలో కానూరి క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం సాగిన శ్రీకాకుళ సాయుధ పోరాటంలో పైలా వాసుదేవరావు అగ్ర భాగాన నిలిచిన యోధుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, బైరయ్య, చిన్నక్క, రాజగంగు, సాయవ్వ, లక్ష్మి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### 'వచనాలయ సలహాదారుల నియామకం చెల్లదు'



**నిజామాబాద్ సిటీ:** బాపూజీ వచనాలయంలో నూతనంగా నియమించిన సలహాదారుల నియామకం చెల్లదని, అది బైలాస్‌కు విర్దుమని పరిరక్షణ పోరాట సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాపూజీ వచనాలయ అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న ఢిల్లీ భక్తవత్సలం నాయుడు కొంతమందిని సలహాదారులుగా నియమించుకున్నారని అది చెల్లదని తెలిపారు. ఎన్నికలు ఆపాలని తాను హైకోర్టులో కేసు వేశానని, అది పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు. బాపూజీ వచనాలయ ఆస్తులను పరిరక్షించాలని కోరారు.

# భక్తులతో పులకించిన ఇందూరు

- హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- విజయయాత్ర నిర్వహించిన భక్తులు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు



గోల్‌హనుమాన్ ఆలయంలోని మూలవిరాట్



సారంగాపూర్‌లో దర్శనం కోసం క్యూ కట్టిన భక్తులు

హనుమాన్ జయంతి సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని హనుమాన్ ఆలయాలు భక్తులతో శనివారం పులకరించాయి. స్వామి వారి దర్శనానికి ఆలయాల్లో భక్తులు క్యూ కట్టారు. జై హనుమాన్.. జైజై హనుమాన్ అంటూ భక్తులు స్వామి వారి నామస్మరణ చేశారు. భక్తులకు ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాలు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు చేపట్టిన హనుమాన్ విజయయాత్ర విజయవంతంగా సాగింది. ప్రజలంతా విజయయాత్రలో పాల్గొని జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నామస్మరణ చేశారు. యాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



గోల్‌హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి



నల్లవెల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు







హనుమాన్ శోభా యాత్రలో హనుమాన్ జెండాతో యువకుడు, శోభాయాత్రలో ప్రధాని మోదీ, యోగి, రాజాసింగ్ చిత్రపటాలతో యువకులు



జక్రాన్‌పల్లిలో అన్నదానం నిర్వహిస్తున్న గ్రామస్తులు



వినాయక్‌నగర్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



రాంపూర్‌లో భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్



ఘన్‌పూర్‌లో అన్నదానం చేస్తున్న సభ్యులు



పడకల్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



సిరికొండలో..



మంచిప్పలో అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు





సారంగాపూర్ ఆలయంలోని మూలవిరాట్, స్వామి వారిని దర్శించుకున్న సీపీ సాయిచైతన్య





నీరుగొండ హనుమాన్ ఆలయంలోని మూలవిరాట్, ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఆర్యనగర్ అభయవీరహనుమాన్ మందిరంలో ..



ఏడో బెటాలియన్ హనుమాన్ ఆలయంలో..



ఆటోనగర్‌లో హనుమాన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో..



నీరుగొండ ఆలయంలో క్యూకట్టిన భక్తులు



ఇందూర్ హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న భక్తులు



సారంగాపూర్‌లో ప్రసాదం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



సారంగాపూర్ ఆలయం ఎదుట ఎండోమెంట్ అధికారులు



తాగునీటిని పంపిణీ చేస్తున్న శ్రీరామస్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు



తెయూలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

## గీతకార్మికులపై వీడీసీ ఆగడాలు ఆపాలి

**నిజామాబాద్ సిటీ :** కల్లుగీత కార్మికులపై వీడీసీ సభ్యులు చేస్తున్న ఆగడాలను వెంటనే ఆపాలని కల్లుగీత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. గీత కార్మికులపై వీడీసీ వారు గత ఆరు నెలలుగా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ చర్యలు మధ్యయుగం నాటి రాజరిక వ్యవస్థలు గుర్తొస్తున్నాయన్నారు. గీత కార్మికులు పెంచుతున్న ఈత చెట్లను కాల్చివేస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో శేఖర్ గౌడ్, పెద్ది వెంకట్రాములు, నరసింహులు గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీరామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్ది వెంకట్రాములు

## ధర్పల్లిలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం

**ధర్పల్లి:** బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న గావ్ చలో అభియాన్ కార్యక్రమం శనివారం ధర్పల్లి మండల కేంద్రంలో కొనసాగింది. పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు దళితవాడలను సందర్శించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రధాని మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం బీజేపీలోకి దళితవాడ నుంచి 20 మంది చేరగా వారికి మహిపాల్ యాదవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు సుమన్, దేవేందర్ నాయక్, గంగాదాస్, కర్క గంగారెడ్డి, మహేశ్, జ్ఞానేశ్వర్, మల్లయ్య, నరేశ్, సందీప్, చందు తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

## సినిమాలు

| | |
|---|---|
| **ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)** | |
| స్క్రీన్-1 | జాక్(తెలుగు)-10.45, 1.30, 4.20, 7.20, 10.20 |
| స్క్రీన్-2 | గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-1.40, 10.20 |
| | ఫలక్‌నుమా దాస్(తెలుగు)-4.30 |
| | అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి(తెలుగు)-7.30 |
| స్క్రీన్-3 | జాట్(హిందీ)-11.00, 1.40, 7.30 |
| | అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -4.30, 10.30 |
| **పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)** | |
| స్క్రీన్-1 | గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-10.40, 1.35, 7.15, 10.10 |
| | మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-4.30 |
| స్క్రీన్-2 | జాక్(తెలుగు)-10.20, 1.15, 4.10, 7.05, 10.00 |
| స్క్రీన్-3 | జాట్(తెలుగు)-10.00, 1.10, 4.20, 7.30, 10.40 |
| స్క్రీన్ -4 | అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి -10.05, 1.10, 4.15, 10.25 |
| | ఫలక్‌నుమా దాస్(తెలుగు)-7.15 |
| లలితామహల్ | జాక్ (తెలుగు) |
| దేవి | గుడ్ బ్యాడ్ అగ్లీ (తెలుగు) |
| నటరాజ్ | జాట్(హిందీ), విజయ్ మ్యాడ్ స్క్వేర్ |

### పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ



క్రీడా సామగ్రిని అందజేస్తున్న దాతలు

**జక్రాన్‌పల్లి:** మండలంలోని తొర్లికొండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు క్రీడా సామగ్రిని దాతలు వేంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్‌గౌడ్ వితరణగా అందజేశారు. క్రీడా పరికరాలను హెచ్‌ఎం, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని దాతలు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ్‌పల్లి సొసైటీ చైర్మన్ నర్సారెడ్డి, వెల్మ గంగారెడ్డి, కనక రవి, గంగారెడ్డి, రాజేశ్‌గౌడ్, రాజేశ్‌ఖన్నా, సన్‌యాదవ్, ప్రసాద్, రణదీర్‌గౌడ్, మర్కంటి గంగామోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**నిజామాబాద్ నాగారం:** అనారోగ్యంతో బాధపడుతున్న ఓ స్నేహితుడి కుటుంబాన్ని పాఠశాల మిత్రులు అండగా నిలిచి ఆర్థికసాయం అందించారు. నగరంలోని చంద్రనగర్‌కు చెందిన కొండలివాడి నవీన్ కొంత కాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నాడు. దీనికి తోడు వీరి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించిన మాడ్రన్ పబ్లిక్ స్కూల్‌లో చదివిన మిత్రులు అండగా నిలిచారు. మిత్రులు నవీన్ కుమార్తెల పేరిట పోస్టాఫీస్‌లో రూ. లక్ష డిపాజిట్ చేసి ఆ ప్రతులను కుటుంబ సభ్యులను శనివారం అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తమను గుర్తించి ఆదుకున్న మిత్రులకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

## బోర్గాం(పి)లో కుస్తీ పోటీలు

**మోపాల్:** నగరశివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా గుత్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు. పోటీలకు జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, వివిధ రాష్ట్రాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. యువతలోని ప్రతిభ వెలికి తీసేందుకే కుస్తీ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.

అనంతరం కుస్తీ పోటీల్లో విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బంటు పెద్ద సాయన్న, కామర్స్ శేఖర్, బంటు రమేశ్, రచ్చ ఆనంద్, బంటు రవి, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

### మీనయ్య మృతి ఉద్యమానికి తీరని లోటు



**మోపాల్:** సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు గడపురం మీనయ్య మృతి పేదలు, ఉద్యమానికి తీరని లోటని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గడపురం మీనయ్య అంత్యక్రియలు నగరశివారులోని బోర్గాం(పి)లో శనివారం నిర్వహించారు. మీనయ్య భౌతికకాయానికి న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, వేల్పూర్ భూమయ్య, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కంజర భూమయ్య, నాగభూషణం, పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, రమేశ్, ఎర్రన్న, చిన్నయ్య, నర్సయ్య, మల్లికార్జున్, భుజేందర్, లక్ష్మి, రాజశేఖర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### కూలీ డబ్బులు చెల్లించాలి



**సిరికొండ:** ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య డిమాండ్ చేశారు. గడ్కోల్‌లో ఉపాధి హామీ కూలీలతో శనివారం సమావేశమయ్యారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పది వారాల నుంచి కూలి డబ్బులు రావడం లేదని కూలీలు వాపోయారు. ప్రభుత్వం వెంటనే కూలీలకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు భూమేశ్, ఎల్లయ్య, చిన్న గంగాధర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.